ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి : నవీన్

పాదయాత్రను ప్రారంభిస్తున్న మలిదశ ఉద్యమకారులు

పాలకవీడు, జనవరి 7 : మలిదశ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మలిదశ ఉద్యమకారుడు రాపోలు నవీన్ అన్నారు. ఉద్యమకారుల డిమాండ్ల సాధనలో భాగంగా మంగళవారం మండలంలోని జాన్ పహాడ్ దర్గా నుంచి పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పాదయాత్ర ఈ నెల 9న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ముగుస్తుందన్నారు. నియోజకవర్గ కేంద్రంలో ఫణిగిరిగుట్ట వద్ద నిర్మిస్తున్న ఇండ్లల్లో ఉద్యమ కారులకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని, 10 లక్షల వరకు వైద్యసదుపాయం అందచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో నాయకులు రామస్వామి, ధనుంజయనాయుడు, ఇంజమూరిరాజేశ్, పెరుమాళ్ల సతీశ్, సీతారాములు శ్రీను పాల్గొన్నారు.

రైస్ మిల్లుల కాలుష్యం నుంచి కాపాడాలని వినతి

పొల్యూషన్ బోర్డు అధికారులకు వినతిపత్రం అందిస్తున్న కాలనీ ప్రజలు

కోదాడటౌన్, జనవరి 7 : రైస్ మిల్లుల నుంచి వెలువడే కాలుష్యం బారి నుంచి కాపాడాలని మున్సిపాలిటీ పరిధిలోని తమ్మర, లక్ష్మీపురం కాలనీ ప్రజలు మంగళవారం కలెక్టర్, నల్లగొండ పొల్యూషన్ బోర్డు అధికారులను కలిసి వినతిపత్రం అందించారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యాక్షుడు బొల్లు ప్రసాద్ మాట్లాడుతూ కోదాడ, ఖమ్మం, జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న లక్ష్మీ శ్రీనివాస రాధాకృష్ణ, రాజ్యలక్ష్మి, శ్రీ లక్ష్మీశ్రీనివాస ఇండస్ట్రీ, పార్‌బాయిల్డ్ రైస్ మిల్లుల నుంచి మురుగునీరు, బూడిద వ్యర్థ పదార్థాలతో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, శ్వాస కోస సమస్యలు వస్తున్నాయని ఆరోపించారు. తాము మిల్లుల యజమానులను కలిసి ఎన్నిసార్లు విన్నవించినా సమస్య పరిష్కరించడం లేదని మండి పడడారు. అధికారులు కలుగజేసుకొని మిల్లులను మూసి వేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బొల్లు ప్రసాద్, సిరిపురపు హేమ, సట్టు వీరస్వామి, వెలిదే పద్మ, సాంబశివరావు పాల్గొన్నారు.

డప్పు కళాకారుల నూతన కమిటీ

ఎన్నిక అనంతరం నినాదాలు చేస్తున్న కమిటీ సభ్యులు

మఠంపల్లి, జనవరి 7 : మండల ఎమ్మార్పీఎస్ డప్పు కళాకారుల నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సత్తారపు శివమాదిగ, ఉపాధ్యక్షుడిగా గుండె పంగు గోపి, ప్రధాన కార్యదర్శిగా చడపంగు కృష్ణమాదిగ, అధికార ప్రతినిధిగా బచ్చలకూరి నగేశ్ మాదిగ, కోశాధికారిగా శాంతికుమార్‌మాదిగ ఎన్నికయ్యారు. వీరిని కళాకారుల జిల్లా ఇన్‌చార్జి కోట వీరస్వామి ఆధ్వర్యంలో ఎన్నుకన్నారు. కార్యక్రమంలో ఇరుగు ప్రభుమాదిగ, వెంకటేశ్వర్లు, ఆదినారాయణ, నందిపాటి సైదులు, జయరాజు, వీరబాబు తదితరులున్నారు.

లక్ష డప్పుల రథయాత్రకు తరలిన మండల నేతలు

నేరేడుచర్లలో రథయాత్రను ప్రారంభిస్తున్న మల్లయ్య

నేరేడుచర్ల, జనవరి 7 : సూర్యాపేటలో నిర్వహించే వెయ్యి గొంతులు, లక్ష డప్పుల రథయాత్రను మంగళవారం నేరేడుచర్లలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఇంజమూరి మల్లయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏబీసీడీ వర్గీకరణే సంఘం అంతిమ లక్ష్యం అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎడవల్లి చంద్రయ్య, వడ్లమూడి ఉపేందర్, పల్లె పంగునాగరాజు, దోరేపల్లి వెంకటేశ్వర్లు, మందకాంతయ్య, నందిపాటి హిందూజ తదితరులున్నారు.

మేధావుల సంఘీభావ సభకు తరలిరావాలి : వెంకటేశ్వర్లు మాదిగ

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎంఈఎఫ్ కార్యదర్శులు

కోదాడటౌన్, జనవరి 7 : ఎస్సీ వర్గీకరణ అమలుకై ఈ నెల 11న హైదరాబాద్‌లోని ఓయూలో జరిగే మేధావుల సంఘీభావ సభను విజయవంతం చేయాలని మాదిగ ఉద్యోగుల సమాఖ్య జాతీయ ప్రధాన కార్యదర్శి కత్తి వెంకటేశ్వర్లు మాదిగ పిలుపునిచ్చారు. పట్టణంలోని హుజూర్ నగర్ రోడ్డులో గల అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం సంఘీభావ సభకు సంబంధించిన కరపత్రాలను ఉద్యోగ సంఘ నాయకులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏపూరి పర్వతాలు, పిడమర్తి సైదులు, జిల్లా ఉపాధ్యక్షుడు చేకూరి రమేశ్, బొల్లి కొండ కోటయ్య, నందిగామ ఆనంద్, పులి నరసింహారావు పాల్గొన్నారు.

రుణమాఫీ పూర్తిస్తాయిలో చేయాలి : సీపీఐ

తాసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న సీపీఐ నాయకులు

గరిడేపల్లి, జనవరి 7 : రాష్ట్ర ప్రభుత్వం అగస్టు 15నాటికే రుణమాఫీ చేస్తామని ప్రకటించి నేటికీ పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయక పోవడం బాధాకరమని సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలో సీపీఐ మండల కమిటీ ఆధ్వర్యంలో తాసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించి తాసీల్దార్ బండ కవితకు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యవర్గ సభ్యుడు కడియాల అప్పయ్య, ఎడ్ల అంజిరెడ్డి, చేవ వెంకన్న, కుందూరు వెంకట్‌రెడ్డి, పోకల ఆంజనేయులు, షేక్ నబీసాహెబ్, సైదులు తదితరులున్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయం : ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

మునగాల, జనవరి 7 : విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నానని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఆదర్శ, జడ్పీహెచ్ఎస్ పాఠశాలల్లో మంగళవారం ఆయన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కేపే మంగ, ధనమూర్తి, ఎంఈఓ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ బూర సైదయ్య గౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తపాలా బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : సైదులు

మునగాల, జనవరి 7 : తపాలా శాఖ జీవిత బీమా పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జీవిత బీమా అభివృద్ధి జిల్లా అధికారి జింజిరాల సైదులు అన్నారు. మండల పరిధిలో కొక్కిరేణి గ్రామంలో మంగళవారం శాఖ ఆధ్వర్యంలో బీమాపై అవగాహన ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో దయాకర్, నరహరి, సునీల పాల్గొన్నారు.

చిలుకూరు : మండల పరిధిలోని సీతారాంపురం గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ శ్రీనివాస్‌చారి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అదే గ్రామానికి చెందిన లారీ ఓనర్లు, డ్రైవర్లు, గ్రామ పెద్దలు కలసి మంగళవారం శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు రూ.45 వేలు ఆర్థికసాయం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పల్లా ఉపేందర్, గన్నా అజయ్, సత్యనారాయణ, వీరయ్య, ఆది, సురేశ్, సైదులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉత్తమ వైద్యం అందించాలి

● కలెక్టర్ ఇలా త్రిపాఠి

టీఆర్‌టీఎఫ్ క్యాలెండర్, డైరీని ఆవిష్కరిస్తున్న కలెక్టర్

నల్లగొండ, జనవరి 7: గ్రామీణ ప్రాంతాల్లో పాము, కుక్క కాటు వల్ల ఎవరూ చనిపోకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు ఉత్తమ వైద్యం అందించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవన్‌లో పారిశుధ్య, ఆరోగ్య విషయాలపై ఆయా శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. గ్రామాల్లో ఆహార పదార్థాలు ఎక్కడ పడితే అక్కడ పడేయడం వల్ల వాటి కోసం వచ్చిన కుక్కలు ప్రజలపై దాడి చేస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ పారిశుధ్య లోపం లేకుండా చర్యలు తీసుకోవాలని పంచాయతీ అధికారులకు సూచించారు. పొలం గట్ల వద్ద పాముకాటుకు గురైన వారికి సకాలంలో చికిత్స అందించి ప్రాణాన్ని కాపాడాలని సూచించారు. ఈ విషయమై గ్రామీణ ప్రాంతాల్లో వైద్య, పంచాయతీ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో కుక్కలను, కోతులను చంపవద్దని, ఊరికి దూరంగా వదిలి పెట్టడం గానీ, మున్సిపాలిటీ సిబ్బందికి అప్పగించడం గానీ చేయాలన్నారు. పీహెచ్‌సీ సిబ్బంది గ్రామాల్లో అందుబాటులో ఉండి గ్రామీణులకు వైద్యం అందించాలన్నారు. ఉత్తమ సేవలు అందించిన వెలిమినేడు, అడవిదేవుల పల్లి వైద్యాధికారులను కలెక్టర్ అభినందించారు. సమావేశంలో డీఎంహెచ్‌ఓ పుట్ల శ్రీనివాస్, డీసీహెచ్‌ఓ మాతృ, జడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్‌రెడ్డి, డీపీఓ వెంకయ్య పాల్గొన్నారు.

టీఆర్‌టీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

నల్లగొండ : టీఆర్‌టీఎఫ్ డైరీ, క్యాలెండర్‌ను మంగళవారం కలెక్టర్ ఇలా త్రిపాఠి తన చాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. అనంతరం డీఈఓ భిక్షపతితో కూడా ఆవిష్కరింపజేశారు. సంఘం నాయకులు మారెడ్డి అంజిరెడ్డి, నిమ్మనగోటి జనార్దన్, తరాల పరమేశ్, మల్లయ్య, జానికిరెడ్డి, సైదులు పాల్గొన్నారు.

విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : డీఎస్పీ

మాట్లాడుతున్న నార్కోటిక్స్ డీఎస్పీ భిక్షపతి

చిట్యాల, జనవరి 7 : విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని యాంటి నార్కోటిక్స్ బ్యూరో డీఎస్పీ భిక్షపతి సూచించారు. మంగళవారం చిట్యాలలోని సరస్వతి జూనియర్ కళాశాల విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై ఆయన అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో నార్కట్‌పల్లి సీఐ నాగరాజు పాల్గొన్నారు.

పేదలకు ఉచిత వైద్య సేవలు అభినందనీయం

● డీఎస్పీ రాజశే ఖర్‌రాజు

వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతున్న డీఎస్పీ రాజశేఖర్‌రాజు

మాడ్గులపల్లి, జనవరి 7: గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచిత వైద్యసేవలు అందించడం అభినందనీయమని మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్‌రాజు అన్నారు. మంగళవారం మండలంలోని తోపుచర్ల గ్రామంలో న్యూజెరూసలేం మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హోప్ సహకారంతో నిర్వహించిన మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. మండలంలోని తోపుచర్ల, ఇస్కబావిగూడెం, సీత్యాతండా, గండ్రవానిగూడెం, కుక్కడం గ్రామాలకు చెందిన 500 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందించారు. కార్యక్రమంలో పాస్టర్ జాన్‌శాస్త్రి తీగల, వైద్యులు రామచంద్ర, భరత్, మోనోజ్ఞ, శ్రీకాంత్, శ్రీధర్, స్వామి, సామ్యూల్, కుసుమ పాల్గొన్నారు.

గిరిజన ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడిగా కృష్ణకాంత్

కుర్ర కృష్ణకాంత్

మిర్యాలగూడ, జనవరి 7: తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడిగా మిర్యాలగూడకు చెందిన కృష్ణకాంత్ ఎన్నికయ్యారు. సంఘం జిల్లా కార్యవర్గాన్ని మంగళవారం దేవరకొండలోని బంజారా భవన్‌లో నిర్వహించారు. ప్రధాన కార్యదర్శిగా కెతావత్ పంతునాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టీజీయూఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు బాణావత్ సైదులునాయక్, ఉపాధ్యక్షుడు మూడ్ తిరుపతినాయక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సంఘం నాయకులు హేమానాయక్, టాక్రు, మల్లేశ్, గిరి, మోతీలాల్, చందు పాల్గొన్నారు.

కేటీఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డివి కక్ష్య సాధింపు చర్యలే

● సామాజిక కార్యకర్త పొనుగోటి చొక్కారావు

నల్లగొండ రూరల్, జనవరి 7: మాజీ మంత్రి కేటీఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి కేవిట్‌కు వెళ్లడం కక్ష్య సాధింపు చర్యే అని సామాజిక కార్యకర్త పొనుగోటి చొక్కారావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ విషయం వివిధ ఎలక్ట్రానిక్ మీడియాల ద్వారా తనకు తెలిసిందన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడటం ముమ్మాటికీ ప్రభుత్వ అసమర్థ పాలనకు నిదర్శనమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా కేవలం కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరిస్తున్నదని పేర్కొన్నారు.

బోరు బావులు వేసేందుకు అనుమతి తప్పనిసరి

● భూగర్భ జలవనరులశాఖ అధికారి రేవతి

నల్లగొండ, జనవరి 7: సెంట్రల్ గ్రౌండ్ వాటర్ అథారిటీ మార్గదర్శకాల ఆధారంగా జిల్లాలో ఇండ్లల్లో, వ్యవసాయ బావుల వద్ద బోర్లు వేయాలనుకునే వాల్టా 2023 చట్టం ప్రకారం తాసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసి అనుమతి తీసుకోవాలని జిల్లా భూగర్భ జల వనరులశాఖ అధికారి రేవతి మంగళవారం ఒక ప్రకటనలో సూచించారు. బోరు బండ్ల యజమానులు కూడా జిల్లా భూగర్భ జల వనరుల శాఖ కార్యాలయంలో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. పారిశ్రామిక, మైనింగ్, బల్క్ వాటర్ సప్లై చేసేవారు భూగర్భ జల వనరుల శాఖ వద్ద అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

మిర్యాలగూడ రూరల్, జనవరి7 : మిర్యాలగూడ పట్టణంలోని కృష్ణమానసకాలనీలోని ఇంట్లో సోమవారం రాత్రి దొంగలు చొరబడి నగదు, నగలు ఎత్తుకెళ్లారు. రూరల్ ఎస్ఐ పిల్లి లోకేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. కృష్ణమానస కాలనీకి చెందిన పందిరి వేణు కుటుంబ సభ్యులతో కలిసి ఈ నెల 5న ఇంటికి తాళం వేసి తిరుపతి వెళ్లాడు. మంగళవారం ఉదయం తిరిగి వచ్చి చూడగా ఇంటి ప్రధాన ద్వారానికి వేసిన తాళం పగులగొట్టి ఉంది. దొంగలు బీరువా తాళాన్ని పగులగొట్టి అందులో ఉన్న 15 తులాల బంగారు ఆభరణాలు, వెండి, కొంత నగదు ఎత్తుకెళ్లినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఎస్ఐ ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. నల్లగొండ నుంచి క్లూస్ టీంను రప్పించి ఆధారాలు సేకరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

చిట్యాల, జనవరి 7 : మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వేముల వీరేశానికి వినతిపత్రం అందించారు. మంగళవారం నకిరేకల్‌లో ఎమ్మెల్యేను కలిసిన నాయకులు జాతీయ రహదారి వెంట సర్వీసు రోడ్డును పొడిగించి మురుగు కాల్వ నిర్మించాలి, అండర్ పాస్‌ను నిర్మించాలి, బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని, డబుల్ బెడ్రూం ఇండ్లను పూర్తి చేసి అర్హులైన వారికి పంపిణీ చేయాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో సీపీఐ జిల్లా నాయకుడు బొడిగె సైదులు, గ్రామశాఖ కార్యదర్శి జిల్లా సత్యం, నాయకులు కేతరాజు అంజయ్య, సీమ వెంకటేశం, పానగుళ్ల శివ ఉన్నారు.

నేటి నుంచి తక్కెళ్లపహాడ్‌లో జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు

శాలిగౌరారం, జనవరి7 : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండలంలోని తక్కెళ్లపహాడ్ గ్రామంలో ఈ నెల 8 నుంచి 16 వరకు ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.

నేడు ఉచిత పశు వైద్య శిబిరం

నిడమనూరు, జనవరి 7 : నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని పార్వతీపురం, కామారెడ్డిగూడెం గ్రామాల్లో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి తోట చందర్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్వతీపురంలో ఉదయం 8 గంటలకు, కామారెడ్డిగూడెంలో ఉదయం 9 గంటలకు శిబిరాన్ని మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. పాడి రైతులు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు విడుదల చేయాలి

నల్లగొండ రూరల్, జనవరి 7: మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు పెండింగ్ బిల్లులు, గౌరవ వేతనం వెంటనే విడుదల చేయాలని మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సీఐటీయూ) జిల్లా అధ్యక్షుడు పోలే సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని ముశంపల్లి, మేళ్లదుప్పలపల్లి, తొరగల్లు, వెలుగుపల్లి, జీకే అన్నారం, రసూల్ పురం, అన్నారెడ్డిగూడ గ్రామాల పాఠశాలల్లో కార్మికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఐదు నెలల నుంచి బిల్లులు, వేతనాలు రాక పోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆయన వెంట యూనియన్ జిల్లా నాయకులు ఫాతిమా, బుచ్చమ్మ, లక్ష్మమ్మ, పోతేపాక లింగమ్మ, ఎల్లమ్మ ఉన్నారు.

సమ్మె విరమించిన సివిల్ సప్లై హమాలీలు

నల్లగొండ, జనవరి 7: తమ డిమాండ్లు నెరవేర్చాలను డిమాండ్ చేస్తూ వారం రోజులుగా సమ్మె చేస్తున్న సివిల్ సప్లై హమాలీలు మంగళవారం సమ్మె విరమించి విధుల్లో చేరుతున్నట్లు ప్రకటించారు. హైదరాబాద్ జలసౌధలో రాష్ట్ర సివిల్ సప్లైశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కార్మికులతో సమావేశమయ్యారు. తామిచ్చిన హామీలు అమలు చేస్తామని, గత అక్టోబర్‌లో చేసిన అగ్రిమెంట్‌ను త్వరలో అమలు చేస్తామని హామీ ఇవ్వడంతో సమ్మెను విరమిస్తున్నట్లు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, హమాలీ కార్మికుల యూనియన్ నాయకులు వెంకటేశ్వర్లు, జానయ్య, బుచ్చయ్య తెలిపారు. బుధవారం నుంచి తాము విధుల్లో చేరనున్నట్లు సివిల్ సప్లై డీఎంకు లేఖను అందించారు.

అంగన్‌వాడీలకు రూ.26వేల వేతనం ఇవ్వాలి

● ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

నల్లగొండ, జనవరి 7: ఐసీడీఎస్‌లో పనిచేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు నెలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీ కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. అనంతరం ఏఓ మోతీలాల్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినీ అంగన్‌వాడీలకు పదోన్నతి ఇచ్చి తొమ్మిది నెలలైనా వారికి పెంచిన వేతనాలు అమలు చేయలేదన్నారు. అంగన్‌వాడీ టీచర్లకు సూపర్‌వైజర్‌గా పదోన్నతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీపీయాప్ సడలించి రిజిస్టర్లపై స్పష్టత ఇవ్వడంతో పాటు పెండింగ్‌లో ఉన్న ఇంటి అద్దెలు, గ్యాస్ బిల్స్, ఆరోగ్య లక్ష్మి బిల్లులు, ఈవెంట్, స్టేషనరీ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు కేఎస్ రెడ్డి, అంగన్‌వాడీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షురాలు శాంతకుమారి, విజయ, పద్మ, అంజలి, యాదమ్మ, కవిత, జయమ్మ, భాగ్యమ్మ, గీత పనివారల సంఘం జిల్లా కార్యదర్శి పబ్బు వీరస్వామి పాల్గొన్నారు.

చివ్వెంల : అరెస్ట్ అయిన అనంతరం పోలీస్ స్టేషన్‌లో హమాలీలు

పెరిగిన కూలి రేట్ల జీఓను విడుదల చేయాలి : వెంకటేశ్వర్లు

చివ్వెంల, జనవరి 7 : సివిల్ సప్లయ్ హమాలీల పెరిగిన రేట్ల జీఓను వెంటనే విడుదల చేయాలని ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని గోదామ్ వద్ద మంగళవారం నిర్వహించిన సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. నిరసన వ్యక్తం చేస్తున్న హమాలీలకు సివిల్ సప్లయ్ డీఎం ఎన్ఎస్ ప్రసాద్, డీటీ నాగలక్ష్మి, ఎస్ఐ మహేశ్వర్ నచ్చజెప్పినా వినకపోవడంతో పోలీసులు కూలీలతో పాటు, కార్మిక నాయకులను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు.కార్యక్రమంలో పీఎన్ఎం జిల్లా కార్యదర్శి వేల్పుల వెంకన్న, హమాలీ సంఘం అధ్యక్షుడు ఏర్పుల అమ్మయ్య, ఏసు, నవీన్, రాంబాబు, నాగరాజు, వరుణ్, లక్ష్మణ్, వీరన్న, రమేశ్, రవి, వరప్రసాద్ పాల్గొన్నారు.

తుంగతుర్తి : సివిల్ సప్లయ్ హమాలీలకు పెంచిన కూలీ రేట్ల జీఓను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని మండల కేంద్రంలోని గోదామ్ ఎదుట యూనియన్ అధ్యక్షుడు బొంకూరి ఎల్లయ్య ఆధ్వర్యంలో కార్మికులు చేపట్టిన సమ్మె మంగళవారం 8వ రోజుకు చేరుకుంది. ఈమేరకు హమాలీలను పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. వారి దీక్షకు బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య సంఘీభావం తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొంకూరి శ్యాంసుందర్, మల్లెపాక వెంకన్న పాల్గొన్నారు.

100 శాతం ఉత్తీర్ణతే లక్ష్యం ● ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి భీంసింగ్

విద్యార్థినితో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి భీంసింగ్

సూర్యాపేట అర్బన్, జనవరి 7 : ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా 90 రోజుల ప్రణాళికను పకడ్బందీగా అమలు చేయాలని ఇంటర్మీడియట్ బోర్డ్ జాయింగ్ సెక్రటరీ, ఉమ్మడి జిల్లా జూనియర్ కళాశాలల ప్రత్యేక అధికారి భీంసింగ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి మాట్లాడారు. అధ్యాపకులు, విద్యార్థులకు సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఆయన వెంట ఇంటర్మీడియట్ జిల్లా అధికారి భాను నాయక్, ప్రిన్సిపాల్ పెరుమాళ్ల యాదయ్య, అధ్యాపకులు ప్రసాద్, వాసు, సైదులు, నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు.

మెరుగైన సేవలు అందించాలి : చైర్‌పర్సన్ అన్నపూర్ణ

శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ అన్నపూర్ణ

సూర్యాపేటటౌన్, జనవరి 7 : మున్సిపాలిటీకి నూతనంగా వచ్చిన వార్డు అధికారులు తమ సేవలను పట్టణ ప్రజలకు ఉపయోగించి అభివృద్ధి పథంలో నడిపించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా నియమించిన వార్డు అధికారులకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆమె పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఈఈ ఎం.కిరణ్, డీఈ సత్యారావు, శానిటరి ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఆర్ఓ కల్యాణి, ఈఉ తిరుమలయ్య, జూనియర్ అసిస్టెంట్లు ఎండీ.గౌసుద్దీన్, ఎస్ఎస్ఆర్.ప్రసాద్, ప్రభుకుమార్, ఇండ్ల మనోజ్, హెల్త్ అసిస్టెంట్ సురేశ్, సతీశ్ ఉన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు : డీఎంహెచ్‌ఓ

ధరల పట్టికను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌ఓ డాక్టర్ కోటాచలం

సూర్యాపేట, జన